తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
16 మార్చి 2024
పేజీలు : 08



# మా రోడ్డుకు మోక్షమెప్పుడు?

- వరద తాకిడికి కొట్టుకుపోయిన రోడ్డు
- నెలలు గడిచినా తొంగిచూడని నాయకులు
- కనీస రోడ్డు మార్గం లేక కాలనీవాసుల ఇబ్బందులు





**రేగొండ,మార్చ్15(జనం సాక్షి) :** గతేడాది జులైలో కురిసిన భారీ వర్షాల వల్ల వరద తాకిడికి మండలంలోని నారాయణపురం గ్రామం ముదిరాజ్ కాలనీలో ఉన్న రోడ్డు పూర్తిగా కోతకు గురయింది. ఈ ఘటన జరిగి ఏడు నెలలు గడుస్తున్నప్పటికీ ఆ రోడ్డు కనీసం మరమ్మత్తులకు నోచుకోకపోగా,అధికారులు గానీ, నాయకులు గానీ అటువైపు తొంగిచూసిన పాపాన పోలేదు.వర్షాకాలంలో రోడ్డు చెరువును తలపిస్తుంది.విష పురుగుల భయానికి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవించిన రోజులు సైతం లేకపోలేదు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సైతం ఈ గ్రామానికి తీవ్ర న్యాయం జరిగింది.అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బీఆర్ఎస్ పార్టీ కావడం సర్పంచ్ గైకొటి సునీత రవీందర్ గండ్ర సత్యనారాయణ వర్గం కావడంతో సర్పంచ్ కి ఎమ్మెల్యే కు మధ్య సయోధ్య కుదరక ఐదు సంవత్సరాలు గ్రామం వెనకకు నెట్టివెయ్యబడింది.గ్రామానికి నిధుల కొరత,కోతకు గురైన రోడ్డుపై చిన్న చూపు అందులో భాగమే. **ఆశలన్నీ ఆయన పైనే:** ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పైనే ఆశలు పెట్టుకొని కాలనీవాసులు ఎదురుచూస్తున్నారు. ఎమ్మెల్యే ప్రతి గ్రామానికి నిధుల వరద పారిస్తున్నారు.ఈ తరుణంలోనైన తమ కాలనీకి నూతన రోడ్డు మంజూరు చేసి తమకు న్యాయం చేస్తారని కాలనీ వాసులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.ప్రస్తుతం వేసవి కాలం రావడంతో రోడ్డు పూర్తి చేసి వర్షాకాలంలోనైన వరద బాధ తప్పిస్తార లేదా అన్నది చూడాలిమరి.

## ప్రజల ఆనందమే.. పాలకుల ఆనందం..



- మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 15, (జనంసాక్షి) :**సంక్షేమాభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే పథకాల ఫలాలను అర్హులైన లబ్దిదారులకు అందించడం ద్వారా ప్రజలు పొందే సంతోషమే పాలకులకు నిజమైన ఆనందమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ–శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ- ఉట్నూర్ పరిధిలోని కొమురంభీం భవన సముదాయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా (మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్)ల కలెక్టర్లు బదావత్ సంతోష్, వెంకటేష్ దోత్రే, రాజర్షి షా, ఆశిష్ సంగ్వాన్, ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, ఎస్.పి.లు జానకి షర్మిల, సురేష్కుమార్, ఘోస్ ఆలం, అటవీ శాఖ అధికారులు శివ్ ఆశిష్ సింగ్, ప్రషత్ బాజీరావు పాటిల్, అదనపు కలెక్టర్లు బి.రాహుల్, దీపక్ తివారి, ఫైజన్ అహ్మద్, దాసరి వేణు, శ్యామలాదేవి, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకాన్ని అర్హత గల అసలైన లబ్దిదారులకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. అభివృద్ధి పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, రహదారుల మిగతా 2లో..

## ఆర్టీసీ బస్సు, డీసీఎం వ్యాన్ ఢీ..








- 15 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు
- భూపాలపల్లిలో హాస్పిటల్ లో చికిత్స..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవి మల్లంపల్లి క్రాస్ రోడ్ వద్ద ఆర్టీసీ బస్సు, డీసీఎం వ్యాను శుక్రవారం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 15మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కాళేశ్వరం నుండి పరకాలకు వస్తుండగా మార్గమధ్యంలోని అడవి మల్లంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న డీసీఎం వ్యాన్ బస్సును ఢీకొట్టింది. ఈ సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 15మందికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## నీటి సమస్య ఏర్పడితే చర్యలు

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ప్రస్తుత వేసవిలో మంచినీటి ఎద్దడి ఏర్పడితే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో వేసవిలో మంచినీటి సమస్య నివారణ చర్యలపై శుక్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో నీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, గ్రామాలలో మంచినీటి సమస్య వస్తే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి బోరు బావులు, హ్యాండ్ పంప్స్, పైపులైను లీకేజీ మరమ్మతులకు, నూతన పైపులైన్ ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా3 కోట్ల 91 లక్షల రూపాయల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను, హ్యాండ్ పంపులను, తక్షణమే మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే గ్రామస్థాయిలో మంచినీటి సమస్యను గుర్తించి నివేదికలు అందజేయాలని అన్ని మండలాలలోని ఎంపీడీవోలను ఆదేశించినప్పటికీకొన్ని మండలాల ఎంపీడీవోలు జాప్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో మంచినీటి సమస్య ఏర్పడితే సంబంధిత ఎంపీడీవో పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మంచినీటి సమస్యలపై నివేదికలు అందజేయడంలో జాప్యం వహించిన మలహర్ మండల ఎంపీడీవోకు షోకాజ్ నోటిస్ జారీ చేయాలని జడ్పీ సీఈఓ కు సూచించారు. శుక్రవారం వరకు 82 గ్రామ పంచాయతీల నుండి పూర్తిస్థాయిలో నివేదికలు అందలేదని సంబంధిత కార్యదర్శులకు వెంటనే షోకాజ్ నోటీస్ జారీ చేసి వివరణ అందజేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. గ్రామాలలోని ప్రతి ఇంటికి కొరత లేకుండా నీరు అందించాల్సిన బాధ్యత ఎంపిడివోలపై ఉందని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించి నివేదికలు అందజేయాలని తప్పుడు నివేదికలు అందించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంజూరు చేసిన నిధులతో చేపట్టిన మరమ్మత్తులు, పనులకు ఖర్చు చేసిన నిధులు యొక్క నివేదికలు మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు ధ్రువీకరణ నివేదికలు అందజేయాలని చెప్పారు. నిధులు మంజూరుపై చేపట్టాల్సిన పనులపై సమగ్ర కార్యాచరణ ఉండాలని తెలిపారు. చేపట్టిన పనులకు తప్పక ఎం.బి రికార్డులను నమోదు చేయాలని చెల్లించిన నిధులు, చెల్లించాల్సిన నిధులపై సమగ్ర నివేదికలు అందజేయాలని పనుల పురోగతిని నిరంతర పర్యవేక్షణ మిగతా 2లో..

# న్యాయపోరాటంలో జర్నలిస్టు ముఖేష్ కు అండగా నిలుస్తాం

● టివిబిజెఏ జిల్లా అధ్యక్షులు గుండోజు శ్రీనివాస్

మహబూబాబాద్ టౌన్, మార్చి 15 (జనంసాక్షి) : జర్నలిస్ట్ వీరంటి ముఖేష్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుండోజు శ్రీనివాస్ తెలిపారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున జర్నలిస్ట్ ముఖేష్ పై జరిగిన దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండోజు శ్రీనివాస్



మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో భౌతిక దాడులు సరైనవి కావని సమస్యల పరిష్కారం కోసం రాజ్యాంగం మనకు ఎన్నో హక్కులను, చట్టాలను కల్పించబడ్డాయని వాటిని సరైన రీతిలో వినియోగించుకుని సమస్యలను పరిష్కారం చేసుకోవాలని అన్నారు. జర్నలిస్టు ముఖేష్ పై జరిగిన దాడిని ప్రజాస్వామిక చర్యగా భావిస్తున్నామని, న్యాయ పోరాటంలో విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున ముఖేష్ కు అండగా నిలుస్తామని తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు బండోజు ఉపేంద్రా చారి మాట్లాడుతూ జర్నలిస్ట్ వీరంటి ముఖేష్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని న్యాయపోరాటంలో ముఖేష్ కు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నాయకులు రావూరి ప్రశాంత్, అనుపోజు పూర్ణచంద్ర రావు, ఎర్రోజు అశోక్, జుజ్జూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆనందమే.. పాలకుల ఆనందం..

ద్వారా అభివృద్ధి వేగవంతం అవుతుందని, ఈ క్రమంలో గ్రామాలలో నాణ్యతతో కూడిన అంతర్గత రహదారులు నిర్మించి జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేయాలని తెలిపారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఎంతో ప్రసిద్ధి గాంచిన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, సంబంధిత నిధులను వెచ్చించి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలీసు అధికారులు ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అమలు చేయాలని, వారి పరిధిలో నిరుద్యోగ యువతను ప్రోత్సహించి సన్మార్గంలో నడిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఖానాపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఒక కుటుంబం లాగా పని చేసి ప్రజల సంక్షేమానికి, జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సమస్యలను గుర్తించి అత్యవసరమైన వాటి పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్యలపై పూర్తి స్థాయి నివేదిక రూపొందించి మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అప్పటికప్పుడు చర్యలు తీసుకునేలా కార్యచరణ తయారు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు, అటవీ శాఖల అధికా రులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకా పశు వులకు రక్ష

● ఎమ్మెల్యే పవార్ రామారావు



భైంసా మార్చ్ 15 (జనం సాక్షి) : పట్టణంలోని గోశాలలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గోవులకు టీకాలు వేశారు. పశువులకు వ్యాధులు సోకకుండా కేంద్ర ప్రభుత్వ ఉచితంగా వ్యాక్సినేషన్ వేస్తుందని ప్రతి 6 నెలలకు ఒక సారి పశువులకు ఉచితంగా పశువులకు టీకాల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పశువైద్యాధికారి డాక్టర్ విట్టల్ సిబ్బంది బిజెపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, గోరక్షకులు, తదితరులు ఉన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

కాసిపేట, మార్చి 15, (జనంసాక్షి) : కాసిపేట మండలంలోని పెద్దనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త కాలనీ అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం పోషకాహార పక్షోత్సవాలు నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధిక తెలిపారు మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడం, చిరుధాన్యాల పోషక విలువలు గర్భిణీలు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం కోసం వివరించడం జరిగిందని సూపర్ వైజర్ రాధిక అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ వేముల వకులదేవి, పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ కుర్చీలు బహూకరణ

ఖానాపురం, మార్చి15 (జనం సాక్షి) : మండలంలోని కొత్తూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్‌కు చిన్నపిల్లలు కూర్చోవడం కోసం కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు ఆరె సంపత్ కుమార్ అంగన్వాడికి వచ్చే చిన్నపిల్లల కోసం 10 కుర్చీలను అంగన్వాడి సెంటర్ కు శుక్రవారం అందజేశారు.

# మాదిగ బిడ్డను గెలిపించుకుంటాం

చెన్నూర్, మార్చి15 (జనం సాక్షి) : పార్లమెంట్ ఎన్నికల్లో మూడు లక్షల పైచిలుకు ఓట్లు ఉన్న మాదిగ ఎంపీ అభ్యర్థిగా మాదిగ బిడ్డను డబ్బు సంకన వేసుకొని దరువు వేస్తూ గెలిపించు కుంటామని మామిడిపల్లి బాపయ్య జాతీయ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు, పెద్దపెల్లి పార్లమెంటు మాదిగల ఐక్యవేదిక కన్వీనర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నలభై ఏళ్ల నుండి ఈ ప్రాంతంలో ఆయా పార్టీలు పరిపాలనలో ఒకసారి మాత్రమే మాదిగ బిడ్డకు అవకాశం కల్పించడం జరిగింది. 40 సంవత్సరాలుగా ఇక్కడ ఉన్నటువంటి దళిత బిడ్డ అయిన కాకా వెంకటస్వామి వివేక్, వినోదులకు రిజర్వేషన్ల పేరిట పదవులు అనుభవించి కోట్లకు పడగెత్తిన వ్యక్తులకు టికెట్లు



ఇస్తున్నారని, గతంలో పరిపాలించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాదిగలను విస్మరించిందని, మాదిగ జాతి పట్ల వివక్ష చూపకుండా రిజర్వేషన్ అంటే డబ్బున్న వారికి పదవులు ఉన్న వారికే పార్టీ టికెట్ ఇవ్వకుండా ఈసారి మాదిగ బిడ్డకు ఎంపీ రిజర్వు టికెట్ ఇవ్వాలని కోరారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానించిన కొలిపాక సతీష్

స్టేషన్ ఘన్పూర్ , మార్చి15 (జనం సాక్షి) : కరీంనగర్ జిల్లాలోని ఇందిరా గార్డెన్ లో జరిగిన బీసీ కుల సంఘాల అధ్వర్యంలో ఆత్మీయ సన్మానం కార్యక్ర మంలో రాష్ట్ర రవాణా శాఖ ,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి, బీసీ సంఘం నాయకుడు కొలిపాక సతీష్ శాలువాతో సన్మానం చేసి మేమెంటో అందజేశారు. ఈ సందర్భంగా కొలిపాక సతీష్ మాట్లాడుతూ బీసీ



కులగణన జరగాలని గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యమాలు పోరాటాలు దశా బ్దాల పాటు చేసిన ప్రతి ఫలం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఏర్పాటు చేయడం సంతోషం కలిగించే విషయమన్నారు. 2023 ఎన్నికల ముందు హామీఇచ్చి హామీని నిలబెట్టుకోవడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి శ్రీనివాస్,గజ్జెల్లి వెంకన్న, దేవరకొండ శ్రీనివాస్, అవుదుర్తి మల్లికార్జున్ తదితరు లు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

● అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్ ప్రతినిధి, మార్చి 15 (జనం సాక్షి) : వినియోగదారుల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అన్నారు. ప్రపంచ వినియోగ దారుల దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్‌లో శుక్రవారం వినియోగదారుల కొరకు న్యాయమైన, బాధ్యతాయు తమైన కృత్రిమ మేధస్సు “ అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వినియోగదారుల హక్కుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కల్పించే కరపత్రాలను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ బి సంధ్యారాణి, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ప్రవీణ్ కుమార్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి, పరిశ్రమల శాఖ జనరల్




మేనేజర్ సిద్ధార్థ రెడ్డి, డిసిఐసి ప్రెసిడెంట్ సుదర్శన్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిటీ ప్రెసిడెంట్ దామోదర్, జనరల్ సెక్రటరీ శ్రావణ్ కుమార్, కన్స్యూమర్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, నంద కుమారి , జిల్లాలోని రేషన్ డీలర్స్, గ్యాస్ డీలర్స్, పెట్రోల్ బంక్ మరియు మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య ఏర్పడితే చర్యలు

చేయాలని కలెక్టర్ సూచించారు. నామమాత్రంగా మరమ్మత్తులు చేస్తే కఠిన చర్యలు తప్పవని మరమ్మత్తులు చేసిన తదుపరి ఎలాంటి మంచినీటి సమస్య రావొద్దని ఆయన స్పష్టం చేశారు. గ్రామాలలో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం సమయంలో పైపులైన్లు పగిలిపోయి లీకేజీలు ఏర్పడే అవకాశం ఉందని కాబట్టి సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పనులను అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. నాణ్యమైన పైపులు ఇతర సామాగ్రిని ఉపయోగించి మరమ్మత్తులు చేపట్టాలన్నారు.గ్రామాలలో మంచినీటి సమస్య వస్తే సకాలంలో స్పందించేందుకు గ్రామస్తుల కు ఫోన్ ద్వారా అందుబాటులో ఉండాలన్నారు. అన్ని ప్రభుత్వ, సంక్షేమ వసతి గృహాల్లో మంచినీటి సౌకర్యం కల్పనకు చర్యలు చేపట్టాలని చెప్పారు. వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు పునప్రారంభం నాటికి మంచినీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి , ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, సిపిఓ శామ్యూల్, డిపిఓ నారాయణరావు, ఉద్యానవన అధికారి సంజీవరావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అందించేప్రతి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలి.. జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కిషోర్

నిర్మల్ బ్యూరో, మార్చి15,జనంసాక్షి,, ప్రభుత్వం పేద విద్యార్థులకు అందించే ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఒకటవ తరగతి ఉచిత సీటుకు విద్యార్థిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. హైదరాబాద్ బేగంపేట్ పబ్లిక్ స్కూల్ లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటవ తరగతిలో ప్రవేశానికై ఈ సీటు కోసం వచ్చిన 14 దరఖాస్తుల్లో తొమ్మిది మంది హాజరయ్యారు. కాగా ఈ లక్కీ డ్రా లో తురాటి గ్రామానికి చెందిన గడ్డం తన్వి సీటును సాధించింది. మరో ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి వెయిటింగ్ లిస్టులో ఉంచారు. సీటు సాధించిన విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఒక విద్యా సంవత్సరంలో విద్యార్థి పై ప్రభుత్వం లక్ష రూపాయల వరకు వెచ్చిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్

# గాలికుంటు వ్యాధులతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

- జెడ్పీ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య



బచ్చన్నపేట మార్చి 15 ( జనం సాక్షి) : పశువులకు సోకే గాలికుంటు వ్యాధులతో రైతులు అప్రమత్తంగా ఉండాలని జనగామ జిల్లా జడ్పీ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో. పశువైద్యాధికారి రామారావుతో కలిసి పశువులకు టీకాలు వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని .గాలికుంటు వ్యాధి పశువుల్లో వైరస్ ద్వారా వ్యాప్తి చెంది వ్యాధి సోకిన పశువులు బలహీన పడడం, 104-108 డిగ్రీల జ్వరంతో నోరు, నాలుక వద్ద బొబ్బలు ఏర్పడి మేత మేయకపోవడం, చొంగ కార్చడం, గిత్తలు మధ్య పుండ్లు ఏర్పడడం వంటి లక్షణాలు చూపిస్తాయి. పశువుల పాల ఉత్పత్తి తగ్గిపోవడం, కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం,చూడి పశువులు ఈసుకుపోవడం , ఎద్దులలో పని సామర్థ్యం తగ్గడం జరుగుతాయి. 4 నెలల వయస్సు దాటిన ప్రతీ పశువులకు టీకాలు వేయించాలి.కావున ఈ అవకాశాన్ని పాడి రైతులందరూ తప్పక వినియోగించుకోవాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



నెక్కొండ, మార్చి 15 (జనం సాక్షి) : మండలం లోని అప్పల రావు పేట గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులతో గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ,పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కుసుమ చెన్నకేశవులు ,పుడుగుల అశోక్ తిప్పని రమేష్ మచ్చ వీరన్న ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఉడుగుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు



వరంగల్ బ్యూరో, మార్చి 15 (జనం సాక్షి) : హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటనకు బల్దియా తరఫున విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ కోర్టు జడ్జి ఎం. రమాదేవి,బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లు అన్నారు. శనివారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నగర పర్యటనలో భాగంగా హనుమకొండ అదాలత్ కోర్టు ప్రాంగణంలో ఏసీబీ కోర్టు, ఫోక్సో కోర్టు, ఈ-న్యాయ సేవా సదన్, రికార్డ్స్ డిజిటలైజేషన్ ఛాంబర్ ల ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో సమర్థవంతంగా నిర్వహించుటకు ఇరువురు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ కోర్టు జడ్జి సూచనల మేరకు వేదిక పైన ఫ్లోరింగ్ డెకరేషన్ తో పాటు లైటింగ్ ఏర్పాటు, ప్రారంభోత్సవాలు జరిగే ప్రాంతాల్లో రెడ్ కార్పెట్ ఏర్పాటు చేయాలని, కోర్ట్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కమీషనర్ అధికారులకు సూచించారు.

# రైతుల వడ్ల డబ్బులు చెల్లించాను

- సంతోష్ ఖాతాలో వేశాను
- నాపై అసత్య ఆరోపణ
- వడ్ల వ్యాపారి శ్రీనివాస్



మల్లూర్,మార్చి 15(జనంసాక్షి) : వర్షాకాలం సీజన్లో మండలంలోని మల్లారం,పెద్దతూండ్ల గ్రామాల్లోని రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసిన నేపథ్యంలో రైతులకు ధాన్యం డబ్బులు చెల్లింపులు చేయగా మిగిలిన పెద్దతూండ్ల రైతులైన బానోతు చంద్రునాయక్,బండ శ్రీదర్ రెడ్డి,పుసాల రవి,నల్లాల, నల్లాల మదుయ్య, పర్సవెన గట్టయ్య తదితర రైతులకు. చెందిన రూ.7 లక్షలు బాధిత రైతులకు చెల్లించాలని మూడు వారాల క్రితం కొండంపేట గ్రామంలోని శ్రీవేంకటేశ్వర రైస్ మిల్ యజమాని రవిందర్ ఖాతా నుంచి పెద్దతూండ్ల గ్రామానికి చెందిన రెవెల్లి సంతోష్ ఖాతాలో వేశానని మల్లారం గ్రామానికి చెందిన వడ్ల వ్యాపారి అనసూరి శ్రీనివాస్ శుక్రవారం విలేకరులతో ఆరోపించారు. ఈ సందర్భంగా వ్యాపారి మాట్లాడారు రైతులకు చెల్లించాలని నమ్మి డబ్బులు ఇస్తే ఇవ్వకుండా తనను మోసం చేశాడన్నారు.రైతుల డబ్బులు చెల్లించాలని అడిగితే తనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా బాధిత రైతులకు డబ్బులు చెల్లించాలని కోరారు.

## జ్యోతిష వాస్తు బ్రహ్మ శ్రవణ్ కుమార్‌కు సత్కారం



నెక్కొండ ,మార్చి 15 (జనం సాక్షి) : వినియోగదారుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో, ఆర్యన్ ఆస్ట్రాలజికల్ రీసెర్చ్ సెంటర్ నుండి జ్యోతిష వాస్తు బ్రహ్మ పేరిట సత్కారం అందుకున్న సందర్భంగా శుక్రవారం వరంగల్ లో సత్కరించారు. అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించిన అనంతరం హనుమకొండ వరంగల్ డిసిబిసి అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ రథన్ సింగ్ ఠాకూర్, గిరగాని సుదర్శన్ గౌడ్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, బండ కాళిదాస్, చేరాల సర్వేశం, నాగేల్లి సారంగం ,మైస వసంత తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మూడు దశాబ్దాలుగా వినియోగదారుల ఉద్యమ ప్రతినిధిగా, వివిధ దశలలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా సామాజిక , ఆధ్యాత్మిక రంగాలలో శ్రమిస్తున్న శ్రవణ్ కుమార్ కు ఈ సత్కారం లభించడం అభినందనీయమన్నారు. శ్రవణ్ కుమార్ జ్యోతిష వాస్తు రంగాలలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడిన పునుగు పిల్లి



భీమదేవరపల్లి, మార్చి 15(జనం సాక్షి) : భీమదేవరపల్లి మండలం లోని కొత్తపల్లి గ్రామ శివారు భూమిలో నిమ్మ రాజిరెడ్డి బావి లో ఒక అరుదైన పిల్లి ప్రమాదవశాత్తు పడింది. అది చూడటానికి పునుగు పిల్లి లేదా మాను పిల్లి ఇప్పపిల్లి,లాగా కనబడుతుంది. ఫారెస్ట్ అధికారులు సమాచారం ప్రకారం స్థానిక రైతు బావిలో పడిన అరుదైన పిల్లి ని చూసి సమాచారం ఇవ్వగా రిస్క్ టీమ్ స్పందించి బావిలోకి దిగి ఫారెస్ట్ అధికారులు అటవీ పార్క్ కు తరలించారు. అనంతరం వైద్య పరీక్షలు జరిపి ఆరోగ్యంగా ఉన్నట్లయితే తిరుపతి జూకు తరలిస్తామని అడవి శాఖ అధికారులు తెలిపారు. ఇటువంటి అరుదైన జాతికి సంబంధించిన పిల్లిని బావిలో పడిన దృశ్యాన్ని గుర్తించిన రేణిగుంట్ల రాజు సరియైన సమయంలో అడవి శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఆయనను అభినందించారు ఇదిలావుండగా పునుగు పిల్లి లేదా మాను పిల్లి,ఇప్ప పిల్లి, లేదా గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం అడవుల్లో ఎక్కువ సంచరిస్తాయని తెలియ వస్తుంది. ఈ జంతువు విసర్జించిన మలం తో కాఫీ తయారీ వాడకంలో ఉపయోగిస్తారు అని తెలిసింది దీని నుంచి వచ్చే తైలం తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి కి అభిషేకం చేస్తారు.

## హెచ్ఐవిపై ఒకరోజు శిక్షణ




ములుగు ప్రతినిధి, మార్చి15(జనంసాక్షి) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ హైమవతి ఆదేశాల మేరకు, స్థానిక ములుగు జిల్లాలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని అన్ని ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు జిల్లాలోని పిపి యూనిట్లు అందులోని సిబ్బంది ఏఎన్ఎంలు, డాటా మేనేజర్ లకు హెచ్ఐవి, హెచ్ఎంఎస్ పోర్టల్‌లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయస్థాయి లక్ష్యమైన 95, 95, 95 ప్రాధాన్యతను హెచ్ఐవి దాగి ఉన్న కేసులను కనుగొనడంలో అన్ని సంస్థలకు ప్రాధాన్యతను డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి శిక్షకులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షత వహించిన, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ప్రస్తుత ఆరోగ్య కార్యక్రమంలలో అతి ముఖ్యమైన రిపోర్టింగ్ సాఫ్ట్వేర్ హెచ్ఎంఐఎస్ ను అందరూ విధిగా నింపాలని, హెచ్ఐవితో జీవిస్తున్న వారి పట్ల ఏ విధమైన వివక్షత చూపకూడదని సూచించారు.

## ధరణి రికార్డుల పరిశీలన



జనగామ బ్యూరో (జనంసాక్షి ): శుక్రవారం నాడు, జిల్లాలోని రఘునాథపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డు రూం, రిజిస్ట్రేషన్ రూంలను పరిశీలించారు. అలాగే రికార్డుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధరణిలో నమోదైన భూమి పెండింగ్ దరఖాస్తులపై పరిశీలన చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించారు.

# కార్యకర్తలతో ఎంపీ కవిత సమావేశం



బయ్యారం,మార్చి 15(జనంసాక్షి): బయ్యారం మండల కేంద్రంలోని కోదండరాం ఫంక్షన్ హాల్ లో పార్లమెంట్ నియోజకవర్గం స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం బీఆర్ఎస్ కై మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంపీ మాలోత్ కవిత పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ కవిత మాట్లాడుతూ...సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని దేశంలోనే నంబర్ వన్ గా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దేనని ఆమె గుర్తు చేశారు. అన్ని ఫ్రీ ఫ్రీ అనగానే ప్రజలు మాయలో పడిపోయి ఓట్లు వేశారని గుర్తు చేశారు.ప్రజలు ఏమనుకున్నారో,ఏమి మాయ జరిగిందో తెలియదు కాని,కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి కాంగ్రెస్ ను గెలిపించి కష్టాలను కొనితెచుకున్నారని ఆమె ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని అబద్ధాలు చెప్పి మోహం చాటేసి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.దేశానికి ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దితే ,అభివృద్ధి పైన విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. ప్రస్తుత మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని అసెంబ్లీ ఎన్నికల్లో అనర్హురాలని పక్కన పెట్టి మళ్ళీ అదే వ్యక్తిని పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం హాస్యాస్పదమని అన్నారు.

# జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించాలి

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండమార్చి15 (జనం సాక్షి)**విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో నిర్వహించిన 8వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ ఇంటర్(బాలికల) జిల్లా సాఫ్ట్ బాల్ పోటీలలో ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరిచి మన ప్రాంత పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలోబోథ్ ఎమ్మెల్యే తోపాటు మండల ఎంపీపీ రాథోడ్ సజన్ బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శోభన్ బాబుగోవర్ధన్ రెడ్డి ప్రెసిడెంట్ జిల్లా ఒలెంపిక్ అసోసియేషన్,రూపావత్ కబీర్ దాస్ అబజర్వార్ వేణుగోపాల్ సాఫ్ట్ బాల్ జాయింట్ సెక్రటరీని నాగిరెడ్డి గంగామోహన్ నిజామాబాద్ జిల్లా సెక్రటరీ జి గంగాధర్ ఆదిలాబాద్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పద్మశాలీల పాలాభిషేకం



**నర్సంపేట జనం సాక్షి (మార్చి 15)**మొట్టమొదటిసారిగా తెలం గాణలో పద్మశాలి కార్పొరేషన్ ఏ ర్పాటు చేసినందుకుగాను వరం గల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన పద్మశాలీలు అంబేద్కర్ సెంటర్ నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నర్సంపేట ఎమ్మెల్యే మాధవ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా స్వీట్లు పంచి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్డు వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు పెండెం శివానంద్ మాట్లాడుతూ పద్మశాలీల కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా అసంఘటిత సంఘటిత కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్నే బాగ్ లింగం, అందె వెంకటేశ్వర్లు, రచ్చ శ్రీనివాస్, గాజుల రమేష్, మార్కండేయ కాలనీ కార్యదర్శి బాల్నే సుభాష్, కూచన రవీందర్, మనోహర్, టాక రాజు, చిందం ప్రశాంత్, జడల శ్రీనివాస్, సామల ప్రశాంత్, కోట పురుషోత్తం, రవీందర్ బలబద్ర శ్రీనివాస్, రామా జగన్, మల్లేశం కూచన ప్రసాద్,ప్రకాష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ముస్లిం ఖబ్రస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణ పనులు

## ప్రారంభించిన కాంగ్రెస్ శ్రేణులు



**ఖానాపురంమార్చి15 జనం సాక్షి** మం డల కేంద్ర ంలోని ముస్లిం ఖబ్రస్తాన్ ప్రహరీ గోడ కు నర్సంపేట శాసనస భ్యులు దొంతి మాధవరెడ్డి 5 లక్షలు మంజూరు చేయగా ముస్లిం సోదరు లతో కలి సి శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,మస్జిద్ సదర్ షేక్ ముస్తఫా ఆధ్వర్యంలో ప్రహరీగోడ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోకమిటీ ఉపాధ్యక్షులు యం డి యాకూబ్ పాషా,కార్యదర్శి యం డి ఖాజా పాషా, గౌరవ అధ్యక్షులు డాక్టర్ గులాం బాబా,సభ్యులు యాకూబ్ పాషా(కిరాణం),ఉస్మాన్, అంకూష్, జానిమియా ,గాలిబ్, మున్ని, నజీర్,మసూద్, సలాం,హఫీజ్, యాకూబ్ పాషా, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# 20-లక్షల ప్రమాద భీమ చెక్ పంపిణి కార్యక్రమం



**తొర్రూరు రూరల్ - మార్చి 15(జనం సాక్షి)** ఏపీజీవీబీ నాం చారి మడూర్ బ్రాంచి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన మరియు 20-లక్షల ప్రమాద భీమా చెక్ పంపిణి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాట్లాడుతు ఏపీజీవీబీ అందించే సేవలు ఉపయోగించుకోవలన్నారు. వ్యవసాయ రుణాలు SHG రుణాలు సకాలంలో తిరిగి చెల్లించితే వడ్డీ రాయితి వస్తుంది. డైరీ ఫామ్, కోళ్ల ఫార్మ్, ఫిషరి ఫామ్, హార్వెస్టర్ మొదలగు రుణాలు సిబిల్ స్కోర్ ఆధారంగా ఇవ్వటం జరుగుతుందని, ఆసక్తి గల వారు బ్యాంకు మేనేజరును సంప్రదించండి అన్నారు. సైబర్ నేరలపై ఖాతాదారూలు అప్రమత్తంగా ఉండాలి ఎవ్వరికి ఎటిఎం వివరాలు Otp చెప్పవద్దు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ నోడల్ అధికారి N శ్రీనివాస్ గారు హాజరై మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు భీమా చేసి కుటుంబానికి ఆర్థిక భరోసా కలిపించా లన్నారు. బ్యాంకులో అందించే బీమా పథకాల గురించి తెలుపుతూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా మరియు అటల్ పెన్షన్ యోజన పథకాలు ఉపయోగించు కోవాలన్నారు. జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా 1000/రూ, లతో 20-లక్షల ప్రమాద భీమ ఉందని తెలియజేశారు. ఇటీవల కాలంలో చెట్టుపై నుండి ప్రమాదవశాత్తూ క్రింద పడి చనిపోయిన కుటుం బానికి 20-లక్షల చెక్ ను నోడల్ అధికారి. శ్రీనివాస్, FLC కౌన్సిలర్ ప్రేమ్ కుమార్, అకౌంటెంట్ జ్యోతి గార్ల చేతుల మీద కుటుంబ సభ్యులకు అందజేశారుఈ కార్యక్రమంలో నోడల్ అధికారి. శ్రీని వాస్,కౌన్సిలర్ ప్రేమ్ కుమార్, మేనేజర్ శ్రవణ్ బ్యాంకు సిబ్బంది జ్యోతి, B.శైలజ, .లత శ్రీ .మేఘన జనరల్ ఇన్సూరెన్స్ అధికారులు పార్వతీషం,అఖిల్ మరియు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్జి బీంపూర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం

## హాజరైన సిడిపిఓ ఉమాదేవి



**భీమిని, మార్చి 15, (జనంసాక్షి)** :భీమిని మండలంలోని కర్జి భీంపూర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఐదు నుండి 18 సంవత్సరాల బాలికలకు పోషక పదార్థాలు వాటి ఆవశ్యకత అంశంపై సిడిపిఓ ఉమాదేవి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పోషక పదార్థాలను ప్రదర్శనలో ఉంచి వాటి వలన కలిగే ప్రయోజనాలు ఎలాంటి ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల గర్భిణీలకు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడో వివరించారు. ముఖ్యంగా చిరుధాన్యాలు, ఆకుకూరలు, కందిపప్పు, పచ్చి కూరగాయలు, పండ్లు ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల గర్భంలో ఉన్న బిడ్డ ఆరోగ్యంగా పెరగడంతో పాటు బలంగా ఉంటాడని తల్లులు పిల్లల పెరుగుదలపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలను తాగించడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి పిల్లవాడు ఆరోగ్యంగా ఉంటాడని తల్లిపాలలో ఉన్న శక్తి అద్భుతంగా పనిచేస్తుందని తెలిపారు. 25 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలని చిన్న వయసులో వివాహం చేసుకోవడం వల్ల ప్రసూతి సమయంలో ఇబ్బం దులు తలెత్తాయని అన్నారు. పిల్ల తల్లులు తమ పిల్లవాడి పెరుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న బాలామృతం పోషక పదార్థాలను పిల్లవాడికి అందించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి బరువును తూచుకోవాలని శిక్షించారు. ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు పాలకూర చుక్కకూర తోటకూర ఆకుకూరలను ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల మినరల్స్, ప్రోటీన్లు, క్యాల్షియం, మెగ్నీషియం విరివిగా లభిస్తాయని అందుకే వీటిని ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి ప్రభుత్వ అందిస్తున్న పాలు, పళ్ళు, గుడ్లను సేవించాలని సూచించారు. ఇవ్వకపోతే అడిగి తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మిల్లెట్స్ చిరుధాన్యాలు అయినా రాగులు సజ్జలు, కొర్రలు మొలకెత్తిన పెసలు, శనగలు విరివిగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో భీమిని జడ్పిటిసి గంగ అక్క, సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్ శిరీష, ఏఎన్ఎం మీనా, ఆశా కార్యకర్త రాజేశ్వరి, డీలర్ మొండన్న, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీ అమలు పై అధికారుల నిర్లక్ష్యం

**మార్చి15 (జనం సాక్షి )** చింతలమ నేపల్లి మండలంలోని బాబాసాగర్ గ్రామ ంలో ప్రజా పాలన తేదీల్లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యంగా ఆన్లైన్ లో నమోదు చేయక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంట ీలను అమలు చేస్తున్నప్పటికీ, కరెంటు, గ్యాస్ పథకాలకు లబ్ధి పొందలే కనష్టపోతున్నామని లబ్ధిదారులు శుక్రవారం రోజున మండల కార్యాల యంలోని ఎంపీడీవో కోట ప్రసాద్ కు వినతి పత్రం అందించారుఅనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పథకాలు వంద రోజులు పూర్తయిన ప్పటికీ, అధికార నిర్లక్ష్యం ధోరణి వల్లే ఇప్పటికీ ఆన్లైన్ నమోదు కాలేదు అన్నా రుపై విషయంపై సోమవారం రోజున ప్రజా ఫిర్యాదులో భాగంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.కార్యక్రమంలో బొల్లం పల్లి తారబయిబ ండారి కమలపులంకర్ కమల సిరికొండ రజక్కతదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**పెంచికల్ పేట్, మర్చి 15(జనం సాక్షి )**మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పత కంలో మంజూరైనా సీసీ రోడ్డు నిర్మాణం పనులను శు క్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రారభించారు . గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.ఐదు లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయిరే బండన్న, మాజీ సర్పంచ్ దా సరి చంద్రమౌళి, కార్యదర్శి చంద్ర శేఖర్, నాయ కులు చౌదరి తిరుపతి ,పుల్గం భాస్కర్,వాగన్న, మహిళ విభాగం అధ్యక్షురాలు సబిహ నజనీన్, మాజీ ఉపసర్పంచ్ తెలిగే రమేష్,తదితరులు ఉన్నారు.

# వైద్యులు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ



**మంగపేట మార్చి 15(జనంసాక్షి)**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ ఈ సందర్భంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వైశాలి విధులలో ఉండగా వారిని ప్రతి నెల ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి అని అడిగి తెలుసుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రసవాలు జరిపే గదిని పరిశీలించారు.వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా రిఫ్రిజిరేటర్ మిషన్,టీకాలు గురించి తెలుసుకున్నారు.అలాగే వైద్యులు నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి అన్నారు.అలాగే వ్యాక్సిన్సులను పరిశీలించి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు లబ్ధిదారుల విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రి సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి తప్పనిసరిగా సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు.అత్యవసర మందులు నిల్వలు చేసుకోవాలని, ఫార్మసీ స్టోర్ మరియు ఫార్మసీ నిర్వహించే స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి ఆరోగ్య మహిళా ప్రోగ్రాం నిర్వహించే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమలాపూర్ ను సందర్శించి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లో అందిస్తున్న సేవలు గురించి,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మౌనిక ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్నిత, డాక్టర్ పద్మ,డాక్టర్ సిరాజ్ మరియు ఫార్మసిస్ట్ సంధ్య, స్టాఫ్ నర్స్ త్రివేణి,ల్యాబ్ టెక్నీషియన్ లలితారాణి మొదలగువారు విధులలో ఉన్నారు.

# భారసా నాయకులు చిల్లర వ్యాఖ్యలు మానుకోవాలి

## ప్రజా నాయకుడు కొమ్మూరి ని విమర్శిస్తే సహించేది లేదు

## జనగామ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడుతున్న జననేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**జనగామ బ్యూరో (జనంసాక్షి ):** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు మరియు పట్టణ నాయకులు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గత మూడు, నాలుగు రోజులుగా సామాజిక మాధ్యమాలలో జనగామ పట్టణానికి తీసుకు వచ్చినటువంటి అభివృద్ధి నిధులకు సంబంధించి పల్లా రాజేశ్వర్ రెడ్డి తెచ్చారని సామాజికమాధ్యమాలలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అలాగే సభ్య సమాజం తలదించుకునే విధంగా రాజకీయ సంస్కృతికి భంగం కలిగే విధంగా ప్రజాస్వామ్య విలువలు దిగజార్చే విధంగా చేస్తున్నటువంటి మాటలు ప్రతాపరెడ్డి పై హవాక్కులు చవాక్కులు చేస్తున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు వారి అనుచర వర్గానికి హెచ్చరిక జారీ చేయడం జరిగింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనగామ ప్రజలను మోసం చేయడానికి పట్టణంలో పట్టు లేని భారాస తప్పుడు జీవో సృష్టించి పట్టణ ప్రజల ఓట్లను దండుకునే కుట్రను బహిర్గతం చేయడం జరిగింది. జీవో నెంబర్ ఎనిమిది వందల ఇరవై నాలుగు తీసుకువచ్చి టీఎస్ ఎఫ్ ఐడిసి ద్వారా పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని మోసపు మాటలు మాట్లాడి ప్రజల అభివృద్ధిని మరిచిన నాయకులు ఏదైతే ప్రభుత్వం అవకాశం కోసం రాజకీయ స్వార్థం కోసం తెచ్చిన 824 జీవోను విస్మరించి ప్రజల అవసరాలు తీర్చడంలో ఏ రోజు కూడా ప్రజల కోసం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి పట్టణ సమస్యలను ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీసుకెళ్లి వారి అనుమతితో 25 కోట్ల రూపాయలను మంజూరు చేయించారు. ఇన్చార్జి మంత్రిగా అయినటువంటి పొంగులేటి శ్రీనివాసరావు రెడ్డి సహకారంతో ఈరోజు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. అలాగే సిద్దిపేట ప్రాంతంలో నీటి ఎద్దడితో తాగునీరు లేక సాగునీరు లేక విపరీతమైనటువంటి ఇబ్బందుల్లో ఉన్న సిద్దిపేట ప్రజల దాహాతి తీర్చాలానికి జిల్లాల విభజన పేరుతో చేర్యాల మరియు మద్దూరు దూళిపిట్ట కొమురవెల్లి ప్రాంతాలను సిద్దిపేటలో కలుపుకొని తపస్సుపల్లి రిజర్వాయర్ నీటిని దోపిడీ చేస్తున్న మాట నిజం కాదా పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ప్రజల పట్ల ,చేర్యాల రైతాంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే శాసనసభలో మా ప్రాంత టపాస్ పల్లి నుండి అక్రమంగా తరలిస్తున్నటువంటి గోదావరి జలాలను వెంటనే ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరాలని డిమాండ్ చేశారు. కోరి మీ నీతి నిజాయితీని నిరూపించుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు . రాజకీయాలలో, సామాజిక మాధ్యమాలలో గొప్పలు చెప్పుకుంటే ప్రజాసేవ చేసినట్టు కాదని అభివృద్ధి నిధులు తీసుకొచ్చి ప్రజలకి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధికి సహకరించాలని సందర్భంగా హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగ్ రావు,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి,%జుఖుఎం% డైరెక్టర్ మల్లారెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, జనగామ మండల ఇంచార్జి లింగాల నర్సిరెడ ఛైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, 17 వవార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణు ,16 వార్డు కౌన్సిలర్ గాదేపాక రామచంద్రం, సీనియర్ నాయకులు ఆలేటి సిద్దిరాములు,ఎంపీటీసీ మెరుగు బాలరాజు, మాజీ ఎంపీటీసీ గణిపాక మహేందర్, చిర్రా హన్మంతరెడ్డి, మైనార్టీ పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మున్నీ బేగం, అండాలు,మోర్తాల ప్రభాకర్, గాజే అనిల్,మచ్చ ప్రవీణ్, గొలుసుల దుర్గేశ్, మచ్చ ప్రవీణ్,వేముల మల్లేష్, జాయ మల్లేష్, బృంగి భాస్కర్, బొరెల్లి సిద్దులు,జనార్దన్, గంధమల్ల కమలాకర్,గుగ్గిళ్ల శ్రీధర్, మారబోయిన ప్రకాష్, రఘు,ప్రవర్ధన్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగుంటపల్లి లో వరి క్షేత్ర సందర్శన



**చెన్నూర్, మార్చి, 15 (జనం సాక్షి)** మండలంలోని ఆస్నాద్ క్లస్టర్ పరిధిలో గల ఎర్రగుంటపల్లి గ్రామంలో వరి పంటలను క్షేత్రస్థాయిలో ఏఈఓ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏఈఓ సాగర్ పంటలను పరిశీలించి వరి పంటలో వస్తున్న చీడపీడలు నియం త్రణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన రైతులకు కల్పించడం జరిగింది. అదేవిధంగా వేసవిలో లోతు దుక్కులు గురించి భూసార పరీక్షలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రవి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## హరిపిరాల హైస్కూల్ హెచ్ఎం బి. వెంకటేశ్వర రావు



**తొర్రూరు రూరల్ - మార్చి15(జనం సాక్షి)** పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తొర్రూరు మండలం హరిపిరాల గ్రామ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి వెంకటేశ్వరరావు గారు తెలిపారు. శుక్రవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ జ్ఞాపకాలను పాఠశాలతో, ఉపాధ్యాయులతో, ఉన్న అనుబంధాన్ని తోటి వారితో పంచుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్తు మార్గనిర్దేశం చేస్తూ పరీక్ష మెలకువలు చెప్పారు. ఈ సందర్భంగా హెచ్ఎం బీవీ రావు మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ జిపిఏ సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, పలు సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు రవి, సుధాకరా చారి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్ కుమార్, శంకర్, చంద్ర ప్రకాష్, సంపత్, మహేందర్, శ్రీనివాసులు, నిమ్మల రవి, విజయలక్ష్మి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ పనులకు భూమి పూజ



**బచ్చన్నపేట మార్చ్ 15 ( జనంసాక్షి)**బచ్చన్నపేట పట్టణ కేంద్రంలో మూడు లక్షల 50 వేల ఎంపీటీసీ నిధులతో అం డర్ డ్రైనేజీ పనులకు శుక్రవా రం ఎంపీటీసీ నల్లగొని పుష్పబాల కిషన్ గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ గత ఐదు సం వత్సరాల కాలంలో ఉన్న ప్రభుత్వం ఎంపీటీసీలకు ఎలాంటి నిధులు కేటాయించలేదని నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపీటీసీలను ఆర్థికంగా ఆదుకోవడంలో భాగంగానే ఈ పనులు కేటాయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయని ఆయన తెలిపారు. రాబోయే ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మ చారి. పెచ్చిటి మోహన్ రెడ్డి. తమ్మడి మహేందర్. అలువాల నరసింహారావు. ఎండి యూసుఫ్. బి కృష్ణంరాజు. అలువాల రమేష్. మినలాపురం సిద్ధులు. పెద్దటి యాదగిరి. గోలి బుచ్చిరాజు. బొమ్మెన రాజయ్య. సూత్రమే రామకృష్ణ. ఎండి యాకుబ్ పాషా ఉన్నారు

# తల్లులు పోషకాహారాన్ని అలవర్చుకోవాలి



**మంగపేట మార్చి15(జనంసాక్షి)**పోషన పక్షంలో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ ఇలా త్రిపాఠీ హాజరై తల్లుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లులకు అందుబాటులో ఉండే మంచి పోషక విలువలు కలిగిన పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు.తల్లి గర్భం నుంచి మొదలుకొని బిడ్డకు రెండు సంత్సరాలు వచ్చేవరకు మంచి పోషాకాహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి తుల రవి,డిడబ్లుఓ స్వర్ణలత లెనిన, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, తాహాసిల్దార్ వీరాస్వామి, సిడిపిఓ హేమలత,ఎంపిఓలు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కుంట్లల మట్టితో దందా



పెద్దవంగర మార్చి 15(జనం సాక్షి )మైనింగ్, ఇరిగేషన్ అధికారుల్లో కొందరిని బుట్టలో వేసుకుని.. మట్టి మాఫియా చెలరేగిపోతోంది. చెరువులలో మట్టిని గుట్టుచప్పుడు కాకుండా తరలించి సొమ్ము చేసుకుంటోంది.మండల కేంద్రంలోని శివారులోని చెరువులు, కుంటలు నుంచి అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్నారు. చెరువులు, కుంటలలో ఉపాధి హామీ పథకంలో భాగంగా మట్టిని రైతుల పొలాలకు తోలాలి కానీ ట్రాక్టర్ యజమానులు రైతుల పేరిట ఇటుక బట్టీలకు అమ్ముకొని సొమ్ముచేసుకుంటున్నారు. అదే కాకుండా రాత్రింబవళ్ళు జేసీబీలతో తొవ్వి మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.మైనింగ్, ఇరిగేషన్ భూగర్భ గనులు, రెవెన్యూ, పోలీసు శాఖలో కొందరి సహకారంతోనే ఈ దందా నడుస్తోందని గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు. మట్టి దందా కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎవరైతే మాకేంటి... ఇంత జరుగుతున్నా ఎవరూ పట్టించుకోక పోవడంతో ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు మట్టి వ్యాపారులు.ఎవరైతే మాకేంటి అంత మా ఇష్టం అన్నట్లుగా వుంది మాఫియా తీరు. గ్రామ చెరువులు నుంచి అక్రమ మట్టి దందా జోరుగా సాగుతోంది మట్టి, ఇటుక బట్టిలను తరలిస్తూ సొమ్ము చేసుకుంటూ సమయాపాలన లేకుండా యథేచ్చగా తోడేస్తున్నారు.దీంతో నీరు అగుగంటిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని గ్రామ స్తులు కోరుతున్నారు.

# ఓటరు చైతన్యం పై అవగాహన కార్యక్రమం




వరంగల్ ఈస్ట్, మార్చి 15 (జనం సాక్షి) త్వరలో జరుగనున్న సాధారణ లోక్ సభ ఎన్నికల నేపథ్యాన్ని పురస్కరించుకొని హన్మకొండ లోని డి ఆర్ డి ఓ కార్యాలయం లో శుక్రవారం ఎస్.వి.ఈ.ఈ.పి (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)-2024 పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో నోడల్ అధికారి భాగ్య లక్ష్మి ఓటరు చైతన్యం పై అవగాహన కలిగిస్తూ టి ఎల్ ఎఫ్, ఆర్.పి.లు, ఓ.బి.లకు ఎన్నికల నియమావళి, ప్రక్రియ పై కనీస అవగాహన కలిగి ఉండాలని, క్షేత్ర స్థాయి లో స్వయం సహాయక బృందాలకు ఆర్.పి.లు, ఓ.బి.లు ఓటు హక్కు ప్రాధాన్యత పై ప్రజల్లో ప్రదానం గా యువకుల్లో చైతన్యం కలిగించి ఎన్నికల ప్రక్రియలో ఓటు హక్కు వినియోగించు కునేలా ప్రోత్సహించాలని అన్నారు.అనంతరం టి ఎల్ ఎఫ్, సి. ఓ.లు, ఆర్.పి.లు, ఓ.బి.లచే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, బల్దియా టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ డి ఎం సి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ లో వార్డుల సందర్శన

## ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి



చెన్నూర్, మార్చి, 15 (జనం సాక్షి) పట్టణంలో శాసనసభ్యులు జి వివేక్ వెంకటస్వామి మార్నింగ్ వాక్ లో భాగంగా నేరుగా ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పట్టణంలో కూరగాయల మార్కెట్, బట్టివాడ , బొక్కల గూడెం, బేస్తవాడ, మహంకాళి వాడల్లో సంచరిస్తూ వాడల్లో ఉన్న డ్రైనేజీ పలు సమస్యలపై ప్రజలు ఆయనకు నేరుగా విన్నవించడం జరిగింది. వాటిపై స్పందించి మునిసిపల్ కమిషనర్ గంగాధర్ తో ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో తెలుసుకొని త్వరగా పూర్తి చేసి సమస్యలు లేకుండా చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోగుల సతీష్ ,సుశీల్ కుమార్, చింతల శ్రీనివాస్, హేమంత్ రెడ్డి, పెద్దింటి శ్రీనివాస్ , బాణేష్ ,వెంకటేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### గాలికుంటు వ్యాధి టీకాలు పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి

నెరడిగొండ మార్చి15(జనంసాక్షి)పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకై జిల్లా వ్యాప్తంగా ఈ నెల15నుంచి వచ్చే నెల 14వరకు నెల రోజుల పాటు పశువుల గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకులు పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా తమ పశువులు ప్రమాదకరమైన వ్యాధి బారిన పడకుండా గాలికుంటు టీకాలు వేయించుకోని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏడి పశువైద్యాధికారి డాక్టర్ రామరావు మండల ఎంపీపీ రాథోడ్ సజన్ విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ పెంట వేంకట రమణ పివిటి పశువైద్యాధికారి డా.సునిల్ కుమార్ పశువైద్య సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు చట్టాలపై అవగాహన పొందాలి

## విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీని అభివృద్ధి పరచి ఉపయోగించాలి



జనగామ, మార్చి 15(జనం సాక్షి ): వినియోగదారులు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పొందినప్పుడే సమాజంలో జరిగే మోసాలను ఎదుర్కొనే శక్తి వస్తుందని రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పొందినప్పుడే మోసాలపై నియంత్రణ సాధించగలుగుతామన్నారు. వినియోగదారుల చైతన్యం కొరకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 24 మార్చి 15వ తేదీలలో సమావేశాలు ఏర్పాటు చేసి వినియోగదారులకు సంక్రమించే హక్కులను తెలియజేస్తున్న ప్రతిఫలాలు మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నాయన్నారు. ఇది కేవలం నిర్లక్ష్య ధోరణి మాత్రమేనని అభిప్రాయపడ్డారు. విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ధైర్యంగా మాట్లాడాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వ్యాపార రంగాలలో కూడా విస్తృతంగా దూసుకుపోతున్నదని ఆన్లైన్ మోసాలు పెరిగిపోతున్న తరుణమని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ఈ సమావేశంలో ప్రధాన అంశంగా న్యాయమైన బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు కొరకు పక్షపాతం, పారదర్శకత, జవాబుదారితనం, గోప్యత, భద్రత వంటివి వినియోగదారుల ఫోరం ప్రభుత్వాలను వ్యాపారవేత్తలను వాడుకదారులను ఐక్యంగా పనిచేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీని అభివృద్ధి పరచి ఉపయోగించాలనే ఉద్దేశంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 1986లో ప్రవేశపెట్టిన చట్టం మరింత బలోపేతం చేస్తూ నూతన వినియోగదారుల పరిరక్షణ చట్టం 2020, జులై 20వ తేదీ నుండి అమల్లోకి వచ్చిం దన్నారు. ఈ నూతన చట్టం 2019లో పలు విధాలుగా వినియోగదారులకు రక్షణ కవచంగా ఉందని, వస్తువు కొనుగోలు ఏ రూపంలో చేసిన ఆన్లైన్, ఆఫ్లైన్, మల్టీ లెవెల్ మార్కెటింగ్, ఈ కామర్స్, ఈ ఫైలింగ్ తదితర విధానాల ద్వారా వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేస్తే వినియోగదారుని గానే పరిగణిస్తూ నూతన చట్టం రక్షణగా నిలుస్తున్నదన్నారులతః చట్టం ప్రకారం కొనుగోలు చేసిన వస్తువు విలువ కోటి రూపాయల లోపు ఉంటే జిల్లా కమిషన్ పరిధిలోను, 10 కోట్ల వరకు అయితే రాష్ట్ర కమిషన్ పరిధిలోను, 10 కోట్లకు పైబడి ఉంటే నేరుగా జాతీయ కమిషన్ లోను ఫిర్యాదు చేసి అతి తక్కువ రుసుము తో పరిష్కారం పొందవచ్చునన్నారు. ఆహారం కల్తీ జరిగినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సాధిక్ అలీ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ఇబ్బంది కాకూడదని సామాన్యుడికి రక్షణ కవచంగా వినియోగదారుల ఫోరం పని చేయాలన్నారు. దేశ సంస్కృతిని భావాజాలాన్ని పరిరక్షించుకుంటూ ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలన్నారు. అనంతరం వినియోగదారుల హక్కుల పై విద్యార్థుల్లో చైతన్యం పెంచేందుకు ఏర్పాటుచేసిన పోటీలపై గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారిణి రోజా రాణి, సివిల్ సప్లై జనరల్ మేనేజర్ ప్రసాద్, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డి ఆర్ డి ఓ మొగులప్ప, వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు నవీన్ శర్మ, ఎం. జె. పి. గురుకులం ప్రిన్సిపాల్ అనిత, బచ్చన్నపేట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులం విద్యార్థినిలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోతున్న పట్టించుకోని పాలకులు

## జనగామ జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి



బచ్చన్నపేట మార్చ్ 15( జనం సాక్షి)జనగామ నియోజకవర్గంలో పంట పొలాలు ఎండిపోతున్న పాలకులు పట్టించుకోవడంలేదని రైతుబంధు జనగామ జిల్లా మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు. కార్యకర్తలతో కలిసి బచ్చన్నపేట ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నడూ ఎండని పంట పొలాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలకే ఎండిపో తున్నాయని రైతులు కన్నీరు పెడుతున్నారని అన్నారు. రైతు కన్నీరు రాష్ట్రానికి మంచిది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు శాపంగా మారిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని తపస్పల్లి రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసి నియోజకవర్గంలోని అన్ని చర్లను నింపుతూ యాసంగి పంట పొలాలకు నీరు అందించాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించి రైతులకు అండగా ఉంటామని అన్నారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి. పిఏసిఎస్ మాజీ చైర్మన్ పులిగిల్లా పూర్ణచందర్. ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్. బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వద్దేపల్లి మల్లారెడ్డి. దూదల కనకయ్య. గుర్రపు బాలరాజు. జిల్లెల్ల బి కృష్ణంరాజు. ఎండి కైసర్. పడిగల కరుణాకర్ రెడ్డి. కొప్పూరపు సిద్ధారెడ్డి. కరుణాల వేణు. కొలుగూరి రాములు ఉన్నారు

# సమ్మక్క సారలమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్ కు ఆత్మీయ సన్మానం



నల్లబెల్లి 15 ( జనం సాక్షి): ఆసియా ఖండంలోని అతిపెద్ద జాతర సమ్మక్క సారలమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్ అచ్చు పటేల్ శుక్రవారం మండలానికి వచ్చిన సందర్భంగా నల్లబెల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి వారికి శాలువా కప్పి ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంబరగొండ రాజు, అనంతుల రాజ్ కుమార్, చోటు, రమేష్, భాస్కర్, సురేందర్, నాగభూషణ్ పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి బండి సంజయ్ ఏకైక లక్ష్యం

## పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్

## బిజెపి భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు



**భీమదేవరపల్లి:మార్చి15(జనం సాక్షి)** భారతీయ జనతా పార్టీ భీమాదేవరపల్లి మండలం అభివృద్ధి కోసం 25 కోట్లు రోడ్డు అక్కనపేట మండలం అంతక్ పేట నుంచి కొత్తకొండ గ్రామం వరకు 25 కోట్ల రూపాయలు ( సిఆర్ఎఫ్ ) పండ్ నుండి సాంక్షన్ చేయడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తకొండ గ్రామంలో గాంధీ సర్కిల్లో శుక్రవారం బిజెపి నాయకులు కార్యకర్తలు టపాసులు కాల్చి స్వీట్లు పంచారు. ఈ భాగంగా బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి లక్ష్యంగా బండి సంజయ్ కుమార్ అహర్నిశలు కష్టపడుతూ అభివృద్ధి పనులల్లో దూసుకుపోతూ . తెలంగాణ రాష్ట్రంలో ఏ రైతులకు కష్టం వచ్చిన పెద.బడుగు. బలహీన వర్గాల కోసం ఎస్సీ. ఎస్టీ మైనార్టీల కోసం ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానని ముందుండేటువంటి వ్యక్తి మన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ అని అన్నారు.రాబోయే రోజులలో మరోసారి గెలిచి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాడని పూర్తి విశ్వాసాన్ని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దొంగల కొమురయ్య, ప్రధాన కార్యదర్శిలు గోదల సంపత్, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు,అంబీర్ కవిత, పిల్లి రవీందర్, మేట్టు అశోక్ రావు, నాగవెల్లి సంపత్, కంకల సదానందం,ముంజల నారాయణ, అఖిల్, భైరవని అనిల్, సొప్పరి నవీన్, తదితర నాయకులు పాల్గొన్నారుబిలి

# ముల్కనూరులో కాన్సిరాం 90 వ జయంతి ఘనంగా నిర్వహించారు





**భీమదేవరపల్లిబీమార్చి15(జనం సాక్షి)** బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు బహుజనులకు రాజ్యాధికారం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన దాదాసాహెబ్ మాన్యశ్రీ కాన్సిరాం 90వ జయంతి సందర్భంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం బి ఎస్ పి మండల అధ్యక్షుడు తాదూరి చిరంజీవి ఆధ్వర్యంలో కాన్సిరాం చిత్రపటానికి పూలమాలవేసి 90వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు పులి నిరజ, హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నడిగోటి నరేష్,హాజరై కాన్సిరాం 90 వ జయంతి జయంతి సందర్భంగా ముల్కనూర్ స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు,ఈ భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నడిగోటి నరేష్ మాట్లాడుతూ మాన్యశ్రీ కాన్సిరాం కి భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు తాదూరు చిరంజీవి బిఎస్పీ సీనియర్ నాయకులు తూముల స్వామి, వద్లూరి కుమార్ ,గడిపే బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి గడిపే సందీప్, తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, కో కన్వీనర్ కొమ్ముల రవీందర్, నద్దునూరి విజయ్, మిడిదొడ్డి సంపత్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాసేవకే నా జీవితం అంకితం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**టేకుమట్ల.మార్చి15(జనంసాక్షి)**భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే నా ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో రూ. 1.5 కోట్లతో నూతన తహసీల్దార్ కార్యాలయం,రూ. 1.5 కోట్లతో నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయం భవనములకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే నా ధ్యేయమని, అందుకు అహర్నిశలు పనిచేస్తూ,నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలన్నింటిని గ్రామాలల్లో ఉండే అర్హులందరికీ అందిస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు.అనంతరం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొని పీఆర్టీయు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి,తహసీల్దార్ విజయలక్ష్మి,ఎంపీడీఓ అనిత,వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్,పార్టీ ప్రధాన కార్యదర్శి దసారపు సాధనందం,కృష్ణ రెడ్డి,మాజీ సర్పంచ్లు పొలాల సరోత్తం రెడ్డి,గునిగంటి మహేందర్,ఎంపీటీసీలు అది సునీత రఘు,గంధం వజ్రమ్మ సారయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బంద శ్రీకాంత్, నాయకులు క్రాంతి, అనిల్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను సన్మానించిన కొలిపాక సతీష్

**స్టేషన్ ఘన్పూర్ , మార్చి15 , ( జనం సాక్షి ) :** కరీంనగర్ జిలాలోనీ ఇందిరా గార్డెన్ లో జరిగిన బీసీ కుల సంఘాల అధ్వర్యంలో ఆత్మీయ సన్మానం కార్యక్ర మంలో రాష్ట రవాణా శాఖ ,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి, బీసీ సంఘం నాయకుడు కొలిపాక సతీష్ శాలువాతో సన్మానం చేసి మేమెంటో అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా కొలిపాక సతీష్ మాట్లాడుతూ బీసీ కులగణన జరగాలని గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యమాలు పోరాటాలు దశాబ్దాల పాటు చేసిన ప్రతి పలం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఏరాటు చేయడం సంతోషం కలిగించే విష యం అనిఅన్నారు .2023 ఎన్నికలముందు హామీఇచ్చి హామీని నిలబెట్టుకోవడంలో రాష్ట ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కమంలో గజ్జెల్లి వెంకన్న, దేవరకొండ శ్రీనివాస్, అవుదుర్తి మల్లికార్జున్ తదితరు లు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మార్వో మోహియోద్దీన్



**చిట్యాల మార్చి 15 (జనం సాక్షి)** అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో ఎండి ఖాజా మొహియోద్దీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని బావుసింగ్ పల్లి అంగన్వాడి టీచర్ శ్రీలత ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ ఎండి మోహియోద్దీన్, సూపర్వైజర్ జయప్రద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ జయప్రద పోషణ్ పక్వాడ లో భాగంగా ప్రతిరోజు చిరుధాన్యాలతో కూడిన భోజనం చేయాలని అప్పుడే పోషకాహార లోపం రక్తహీనత తగ్గించవచ్చని వివరించారు, అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి భావి పౌరులుగా ఎదగటానికి అంగన్వాడీ కేంద్రాలు చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయని, కేంద్రంలో ఇచ్చే పోషకార పదార్థాలన్నీ తల్లులు పిల్లలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాసన చేయించి చెంచుకానికి చెందిన రమ మహిళకు, చిరుధాన్యాల వంటకాలను ప్రతి రోజు తన కుటుంబ సభ్యులకు పెట్టడం జరుగుతుందని తెలిపినందున ఆమెను ఆదర్శమహిళగా ఎంపిక చేసి తాసిల్దారు చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ శిల్ప గ్రామ కార్యదర్శి కృష్ణ కాంత్ సీఏ స్రవంతి టీచర్స్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు సరైన పోషకాహారం అందించాలి

## అంగన్వాడి సూపర్వైజర్ మనోరమ



**బచ్చన్నపేట మార్చ్ 15 ( జనం సాక్షి )**బాలింతలకు. గర్భిణీలకు. కిషోర్ బాలికలకు. పిల్లలకు సరైన పోషకా హారం అందించి ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని బచన్నపేట మండల అంగన్వాడి సూపర్వైజర్ మనోరమ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న రాంచెర్ల అంగన్వాడి కేంద్రంలో పోషక పక్షం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ. రక్తహీనతకు లోను కాకుండా ప్రతి స్త్రీ ఉండాలని అన్నారు. పిల్లలు సరైన పోషకాహారం తీసుకొని సరైన బరువు కలిగి ఆరోగ్యంగా ఉండా లన్నారు. చిరుధాన్యాల గురించి వాటి ఉపయోగం గురించి వివరించారు ఈ కార్యక్ర మంలో అంగన్వాడి టీచర్ బాలలక్ష్మి. ఆయా అలివేలు. గర్భిణీలు .బాలిం తలు.పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

## స్టేషన్ ఘన్ పూర్ ఏసిపి ఆర్ భీమ్ శర్మ



**స్టేషన్ ఘన్ పూర్ , మార్చి 15 , ( జనం సాక్షి ) :**ఈనెల 18వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని స్టేషన్ ఘన్పూర్ ఆర్ ఏసిపి భీమ్ శర్మ తెలిపారు. శుక్రవారం భీమ్ శర్మ మాట్లాడుతూ ఏసిపి పరిధిలో 14 పరీక్ష కేంద్రాలు ఉండగా స్టేషన్ ఘన్ పూర్ మండలంలో చాగల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, జెడ్ పి ఎస్ ఎస్ ఘన్ పూర్ (గర్ల్స్), జెడ్ పి ఎస్ ఎస్ ఘన్ పూర్ (బాయ్స్), హెూలీ క్రాస్, చిల్పూర్ మండలంలో మల్కాపూర్ (ఏ)(బి) కేంద్రాలు, రఘునాథపల్లి మండలంలో రఘునాథపల్లి, వెల్ది, నిడి గొండ లింగాలగణపురం మండలంలో నెల్లుట్ల, లింగాల గణపురం లోని పరీక్షా కేంద్రాలతో 14 పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అరగంట ముందుగా చేరుకుని ప్రశాం తంగా పరీక్షలు రాయాలన్నారు.మాస్ కాపీయింగ్ కు పాల్పడి తే కఠిన చర్యలు తప్పవన్నారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు 144 సెక్షన్ అమలుతో పాటు పోలీస్ పెట్రోలింగ్ ఉంటుందని తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.విద్యార్థినీవిద్యార్థులు పరీక్షలకు వచ్చేముందు బ్రేక్ ఫాస్ట్ చేసి రావాలనిఅన్నారు.పరీక్షలు అయిపోయి న తర్వాత మూడు గంటల వరకు పరీక్ష హాలు నుండి విద్యార్థులను బయటికి పంపడం జరగదు అన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణల పై ఉక్కు పాదం

## సి ఐ సైదారావు




**ఖానాపూర్ మార్చి 15 (జనంసాక్షి)**శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఉక్కు పాదం మోపనున్నట్లు సిఐ సైదారావు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన పిచ్చాపాటిగా విలేకరులతో మాట్లాడారు.సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలను పరిరక్షించాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. స్థానికి వ్యాపారులు బాధ్యతగా వారి వారి వ్యాపార సముదాయాల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే ప్రధాన కూడలిల వద్ద ఎగ్జిట్, ఎంట్రీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నేర నియంత్రణ చేయాలంటే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలు తమతో సహకరించాలని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎవరినీ ఉపేక్షించేది లేదని, చట్ట విరుద్ధమైన చర్యలు ఏ స్థాయిలో ఉన్నవారు పాల్పడినా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సి ఐ కి సన్మానం



**ఖానాపూర్ మార్చి 15 (జనంసాక్షి)** నూతన సిఐ గ బాధ్యతలు స్వీకరించిన సైదారావును స్థానిక ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం ఆయనను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పడాల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కోమటిపల్లి వేణుగోపాల్, గౌరవ అధ్యక్షుడు రాచమల్ల రాజశేఖర్,వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిపురం నాగరాజు, కోశాధికారి దాసరి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు పల్లెర్ల శ్రీనివాస్, సమన్వయకర్త మంత్ర రాజ్యం దేవేందర్,ముఖ్య సలహాదారులు దాత్రిక లక్ష్మణ్, గడ్డి నరేష్, సంయుక్త కార్యదర్శి బండపాటి సంతోష్ లతోపాటు సభ్యులు గోపాలకృష్ణ, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ కార్యవర్గ సమావేశం



**నెరడిగొండ మార్చి15(జనంసాక్షి)** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యవర్గ సమావేశం పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో 2024 సంవత్సరపు లావాదేవీలు జమఖర్చులు,రైతులు తీసుకున్న స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలపై చెల్లింపు విడివాదనాలు తదితర అంశాలపై సంఘం సిఈఓ బారే నాగభూషణం చదివి వినిపించారు. తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా సంఘ కార్యవర్గ ఏ ఎంసి ఉపాధ్యక్షుడు ఆడే వసంత్ రావ్ ఇటీవల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పదవి పొందినందుకు వాటిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సబ్లె కిషోర్ ఉపాధ్యక్షులు కాలాలి వెంకటరమణ డైరెక్టర్లు బన్సీ ఆడే మురళి మోహన్ క్రిష్ణ గోపి రాంచందర్ నారాయణ రెడ్డి రజిత సిఈఓ నాగభూషణం గంగన్న రాజేందర్ భూమారెడ్డి సంతోష్ గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం చేస్తున్న అటవీ శాఖ కేంద్ర పోరం అధ్యక్షులు



**చెన్నూర్, మార్చి, 15 (జనం సాక్షి)** అటవీ శాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన పొన్నం మల్లయ్య తమ కలను సహకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ, సహకరించిన ఉన్నతాధికారులకు టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అటవీశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయనకు అటవీ శాఖ సిబ్బంది ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల మినిస్ట్రియల్ ఉద్యోగుల కలను సహకారం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని అదేవిధంగా అటవీ శాఖలోని మినిస్ట్రియల్ ఉద్యోగులందరికీ దక్కిన గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డి ఓ ఎస్ రమేష్, అకౌంట్స్ ఆఫీసర్ కె ఎస్ వి మల్లికార్జున రావు, జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్, సహా అధ్యక్షులు శ్రీపతి బాపు రావు, టిఎన్జీవోస్ చెన్నూర్ యూనిట్ అధ్యక్షులు మామిడి రాజన్న ,కార్యదర్శి కొమరం అభిషేక్ మరియు అటవీ డివిజన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యాదవ మహాసభ సంఘం మండల అధ్యక్షులుగా

## జంగిలి హరిప్రసాద్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక



**డోర్నకల్/కురవి, మార్చి 15 (జనం సాక్షి )**కురవి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో తెలంగాణ యాదవ మహాసభ కురవి మండల నూతన అధ్యక్షులుగా జంగిలి హరిప్రసాద్ యాదవ్ ను జిల్లా సహాయ కార్యదర్శిగా పడాల మల్లయ్య యాదవ్ ను కురవి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు సూతరపు రాజుయాదవ్ మాట్లాతూ,యాదవ జాతి కోసం పోరాడ వలసిన అవసరం ప్రతి ఒక్క యాదవులపై ఉన్నది, యాదవులు ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి,ఐక్యమత్యం తోనే మన జాతి ఉనికిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది కురవి మండల కేంద్రం లో యాదవ సంఘం భవనం ఏర్పాటు చేయాలని అలాగే యాదవ రాజ్యాధికారం కోసం మీ వంతు కృషి చేయాలని అన్నారు. మన బానిసత్వాన్ని మనమే వదులుకోవాలని మన హక్కుల కొరకు మన శక్తినంత కూడ కొట్టుకొని పోరాడాలి ఓ యాదవ యువత మేలుకో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున ఓట్లు వేయడమే కాదు పోటీలో పాల్గొని రాజకీయాల్లో మార్పుకు కృషి చేయాలి అని రాజు యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి నసర్ల బాబురావు యాదవ్ టివైఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాకేష్ యాదవ్, మానుకోట పట్టణ అధ్యక్షులు పెరుగు వేణు యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన రవి యాదవ్, కురవి మండల ప్రధాన కార్యదర్శి నద్దునూరి లింగయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎల్లావుల ఉపేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు కొండా లింగన్న యాదవ్, కోశాధికారి బెంగురీ భద్రయ్య యాదవ్, కార్యదర్శిగా గజ్జి భిక్షం, ప్రచార కార్యదర్శి అవిరాబోయిన వీరన్న యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ గా సురేష్ యాదవ్, గౌరవ సభ్యులు ఉపేందర్ యాదవ్, ఎర్రబల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి15, (జనం సాక్షి) :**జిల్లాలో ఈ నెల 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగందని, ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.30 గం॥ల వరకు ఎ నిర్వహించడం జరుగుతుందని, 9 వేల 637 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు అధికారులు, అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని, ప్రశ్నాపత్రాలు, జవాబుపత్రాల తరలింపుకు బందోబస్తు ఏర్పాట్లతో పాటు పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్కు తావు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ను ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఉదయం 9 గం?ల లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, హాల్టిక్కెట్లను ఆన్లైన్లో bse.telangana.gov.in వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని, వార్షిక పరీక్షల విషయంలో ఏమైనా సందేహాలు ఉ న్నట్లయితే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్లైన్ నం.703246 3114లో సంప్రదించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధం గా ఆర్.టి.సి. ద్వారా సమయాను కూలంగా బస్సులు నడిపించడం జరుగుతుందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యవసర సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించడం జరుగదని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఎంపీడీవో రామయ్య



**చిట్యాల మార్చి 15 (జనంసాక్షి)** భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీవో రామయ్య ,ఎంఈఓ కోడెపాక రఘుపతి, వెలుగు ప్రిన్సిపాల్ బిక్షపతి అన్నారు .ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్, టీఎస్ డబ్ల్యూ ఆర్జె సి కళాశాలలో విద్యార్థులచే మానవహారం నిర్వహించి రాబోయే ఎన్నికల్లో తమ తల్లిదండ్రులతో తప్పకుండా ఓటు వేయిస్తామని పిల్లలు సంకల్ప స్లిప్స్ రాసి, టీఎస్ డబ్ల్యూ ఆర్జె సి లో రంగోలి కార్యక్రమం నిర్వహించి విద్యార్థినిలు తమ చేతులపై ఓటు హక్కు వినియోగించు కునేలా మోహంది పెట్టుకున్నారు . అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో ఓటు హక్కుకు అత్యధిక ప్రాధాన్యత ఉన్నదని, అన్ని వర్గాల ప్రజలకు సమానమైనది ఓటు హక్కు ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ,పంచాయతీ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సూపర్వైజర్ గా శ్రీలత

**ఖానాపూర్ మార్చి 15 (జనంసాక్షి)**ఐ సి సి డి ఎస్ ఖానాపూర్ ప్రాజెక్టు పరిధిలో సూపర్వైజర్ గా పని చేస్తున్న ఏ. శ్రీలత ఉత్తమ సూపర్వైజర్ గా అవార్డు స్వీకరించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉత్తమ సూపర్వైజర్ గా ఎంపిక చేసిన శ్రీలతను రాజధాని నగరం లోని రవీంద్ర భారతిలో శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శాలువాతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సిబ్బంది ఆమెను అభినందించారు.